@netifocusnews @focustv www.netifocusnews.com

TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | గురువారం 28, మార్చి 2024 | పేజీలు: 04

## నేడు ఎమ్మెల్సీ ఉపఎన్నిక




**నేటి ఫోకస్ న్యూస్, మహబూబ్‌నగర్, మార్చి 27:**

**మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గురువారం పోలింగ్ జరగనుండగా.. స్థానిక సంస్థల పరిధిలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు, పురపాలక కౌన్సిలర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరితోపాటు ఎక్స్ అఫీషియో హోదాలో ఉమ్మడి జిల్లా పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలతో పాటు ముగ్గురు ఎమ్మెల్సీలు మొత్తం 1,439 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ అఫీషియోగా కొడంగల్‌లో ఓటు వేయనున్నారు.**

ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ గురువారం జరగనుంది. ఇప్పటికే క్యాంపులకు తరలివెళ్లిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు గురువారం నేరుగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 1,439 మంది ఓటర్లు ఉండగా, 10 పోలింగ్ కేంద్రా లు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 2న కౌటింగ్ జరగనుంది. ఉత్కంఠ మధ్య జరుగుతున్న ఉప ఎన్నిక కావడంతో జిల్లా యంత్రాం గం పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కసిరెడ్డి నారాయణరెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. మిగతా 2లో..

### ఉమ్మడి పాలమూరులో 10 కేంద్రాల ఏర్పాటు

- మొత్తం 1,439 మంది ప్రజా ప్రతినిధులకు ఓటు హక్కు
- ఎక్స్-అఫీషియో హోదాలో ఓటేయనున్న సీఎం రేవంత్
- ఏప్రిల్ 2న కౌంటింగ్
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే హోరాహోరీ



## మరో నలుగురు లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదల

- మెదక్, నిజామాబాద్, భువనగిరి, ఆదిలాబాద్ స్థానాలకు అభ్యర్థులు ఖరారు
- మరో 4 స్థానాలు పెండింగ్‌లోనే..
- 31న మరోసారి సీఈసీ భేటీ

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ:

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ నుంచి బరిలో దిగే మరో నలుగురు లోక్‌సభ అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. మెదక్ నుంచి నీలం మధు, భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, నిజామాబాద్ నుంచి తాటిపర్తి జీవన్‌రెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సుగుణ పోటీ చేస్తారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం రాత్రి విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 17 స్థానాలకుగాను 9 స్థానాలకు ఇంతకు మిగతా 2లో..






## లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

### మధ్యంతర బెయిల్ నిరాకరించిన హైకోర్టు

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-మార్చి27:

లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించలేదు. తన అరెస్ట్‌ను, ఈడీ కస్టడీకి పంపుతూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. ఢిల్లీ హైకోర్టులో కేజీవ్రాల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తనను అక్రమంగా ఈడీ అరెస్ట్ చేసిందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. బుధవారం ఈ పిటిషన్‌ను న్యాయస్థానం విచారించింది. మిగతా 2లో..



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- బీజాపూర్ జిల్లా బాసగూడ అడవుల్లో కాల్పులు
- ఆరుగురు మావోయిస్టుల మృతి
- మృతుల్లో డిప్యూటీ కమాండర్ నగేశ్, సోనీ
- జంట.. తుపాకులు, కిట్ బ్యాగులు స్వాధీనం

నేటి ఫోకస్ న్యూస్, చర్ల-మార్చి 27:

ఛత్తీసగఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బాసగూడ అడవుల్లో బుధవారం ఉదయం మావోయిస్టులు, పోలీసులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో పీఎల్‌జీఏ బాసగూడ ఏరియా 10వ ప్లాటూన్ డిప్యూటీ కమాండర్ పూనెం నగేశ్ సహా ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో పూనెం నగేశ్ భార్య సోనీతోపాటు మరో మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు రోజుల క్రితం బీజాపూర్ జిల్లా బాసగూడ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను మావోయిస్టులు హత్య చేశారు. ఈ ఘటనకు పాల్పడ్డ మిగతా 2లో..

## వీహెచ్‌కు సీఎం రేవంత్ బుజ్జగింపు

### అండగా ఉంటానని హామీ



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి27:

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావును సీఎం రేవంత్‌రెడ్డి కలుసుకుని బుజ్జగించారు. విహెచ్‌కు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇటీవల ఆయన ఖమ్మం లోక్‌సభ టికెట్‌ను ఆశించారు. టిక్కెట్ తనకు దక్కే అవకాశం లేదని సమాచారం అందడంతో అలక బూనారు. గత కొన్నిరోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన.. ఇటీవల మీడియా ముందు అసంతృప్తి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సీఎం.. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మిగతా 2లో..

## 20లక్షల ఉద్యోగాలు

- అధికారంలోకి రాగానే భారీ ఉద్యోగ నియామకాలు
- ఎన్నికలు రావడంతో తాడేపల్లి దాటి వస్తున్న ముసుగువీరుడు
- అన్ని రాష్ట్రాల సిఎంల ఆస్తి.. ఒక్క జగన్ వద్దే ఉంది
- రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే ఎన్నికల పొత్తులు
- జబర్దస్త్ ఎమ్మెల్యే రోజా చేసిందేమీ లేదు
- పుత్తూరు, నగరి ప్రజాగళం సభల్లో చంద్రబాబు విమర్శలు

వివరాలు 02లో..

## ఘోర ప్రమాదం

### పెళ్లి ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు దుర్మరణం

నేటి ఫోకస్ న్యూస్, సంగారెడ్డి-మార్చి27:

సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఆందోల్ మండలం మన్సాన్‌పల్లి శివారులో పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు ముమ్మరం

### 15మంది అధికారుల చేతుల్లో ఎస్ఐబి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి27:

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు పోలీసులు ముమ్మరం చేశారు. 15 మంది అధికారులు చెప్పు చేతుల్లో ఎస్ఐబీ కీలుబొమ్మగా మారింది. అధికారులు ఎస్ఐబి కంట్రోల్ చేసినట్లుగా గుర్తించారు. రిటైర్డ్ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు ఒక మాజీ డీఐజీ నేతృత్వంలో ఎస్ఐబీ నడిచింది. మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్ తొలి బాధితుడిని తానే..

- దుబ్బాక ఎన్నికల్లో మా ఫోన్లు ట్యాప్ చేశారు
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- డిజిపికి ఫిర్యాదు చేసిన బిజెపి నేత రఘునందన్ రావు

2



నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596

FOCUS TV TELUGU అనునిత్యం - ప్రజా పక్షం

నేటి ఫోకస్ న్యూస్

గురువారం 28, మార్చి, 2024

# నేడు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి..)

ఫిబ్రవరి 26న ఉప ఎన్నిక షెడ్యూల్ వెలువడగా.. కాంగ్రెస్ తరఫున మన్నె జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ తరఫున నవీన్‌కుమార్‌రెడ్డి బరిలో నిలిచారు. మరో స్వతంత్ర అభ్యర్థి సుదర్శన్‌గౌడ్ కూడా బరిలో ఉన్నప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే హోరాహోరీ పోరు జరగనుంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో జోష్ మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీని దక్కించుకోవడం ద్వారా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు.. బీఆర్ఎస్ సైతం తమ పార్టీకి ఉన్న బలంతో ఎమ్మెల్సీని గెలిపించుకోవాలని ఆశిస్తోంది. రెండు పార్టీలు ఇప్పటికే తమ ప్రజాప్రతినిధులను క్యాంపులకు తరలించాయి. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ బలం తక్కువగానే ఉన్నప్పటికీ ఇటీవల పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు హస్తం కండువా కప్పుకొన్నారు. ఈ నేపథ్యంలో భారీగా క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ నేపథ్యంలో కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ అఫిషియో హోదాలో తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ మేరకు గురువారం ఆయన కొడంగల్ రానున్నారు. ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ కేంద్రంలో సీఎం రేవంత్ ఓటు వేయనున్నారు. ఈ కేంద్రంలో కొడంగల్, దౌల్తాబాద్, బొంరాసపేట్ మండలాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు, జట్పీటీసీ సభ్యులు, కొడంగల్ మునిసిపల్ కౌన్సిలర్లు కలిపి మొత్తం 56 మంది ఓటు వేయనున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ నిందితులను వదలం

**– మంత్రి కొండా సురేఖ వెల్లడి**

నేటి ఫోకస్ న్యూస్, వరంగల్–మార్చి27:

సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను వదిలిపెట్టబోమని ఆమె అన్నారు. తన భర్త కొండా మురళీ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని ఆమె వ్యాఖ్యానించారు. సీఎం కూతురుగా ఉన్నప్పుడు లిక్కర్ అక్రమ వ్యాపారం చేశారని కొండా సురేఖ ఆరోపించారు. అవినీతి సొమ్ముతో కేసీఆర్ కుటుంబం కోట్లకు పడగలెత్తిందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం అవినీతిలో బీజేపీకి వాటా ఉందని, మేఘా కృష్ణారెడ్డి బీజేపీకి వెయ్యి కోట్ల రూపాయలను పార్టీ ఫండ్‌గా ఇచ్చారని ఆరోపించారు. అందుకే కాళేశ్వరం అవినీతిపై నోరు మెదపడం లేదని అన్నారు. ఇక మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి మాట్లాడుతూ.. కొత్త–పాత కార్యకర్తలను కలుపుకుని పోతామని అన్నారు. వారంలో ఐదు రోజులు క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటామని ప్రజలు, పార్టీ శ్రేణులకు ఆయన హామీ ఇచ్చారు.

## బ్యాలెట్ రూపంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

**– కలెక్టర్ పి.ఉదయ్ కుమార్**

నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్, (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చ్ 27:

నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పైక భవనంలో ఏర్పాటుచేసిన శాసనమండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ బుధవారం సాయంత్రం సందర్శించి వసతులను పరిశీలించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనున్న ఎన్నికల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా అధికారులు ఆయన ఆదేశించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో 101 మంది ఓటర్లు బ్యాలెట్ రూపంలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, నాగర్ కర్నూల్ తహసిల్దార్ చంద్రశేఖర్ ఇతర అధికారులు తదితరులున్నారు.

## కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలతోనే ట్యాపింగ్

**మాజీ ఎంపి, కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ ఆరోపణ**

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–మార్చి27:

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏ1, ఏ2 ముద్దాయిలని మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో కానిస్టేబుల్ బదిలీ కావాలన్నా కేటీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే చేసేవారని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కి ప్రధాన కారణం వారిద్దరే అని.. వారికీ జైలు శిక్ష పడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని విమర్శించారు. 'తిండి లేకుండా బతకవచ్చు గానీ స్వేచ్ఛ లేకుండా బతకలేం. మానవ హక్కులను కాలారాస్తూ ట్యాపింగ్ చేయడం క్షమించరాని నేరం. భువనగిరి నుంచి నన్ను పోటీ చేయాలని రాజగోపాల్ రెడ్డి కోరారు. నన్ను గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని రాజగోపాల్ అంటున్నారు. నాకు పోటీ చేయడం ఇష్టం లేదని చెప్పా. స్వాతంత్ర్యానంతరం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వారంతా నక్సలిజం వైపు మళ్లారు. ఉమ్మడి రాష్ట్రంలో కమ్మ, రెడ్లు రాజ్యమేలారు. తెలంగాణ వచ్చిన తర్వాత రావులు రాజ్యం ఏలారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా జరుగుతోంది' అని మధుయాష్కీ అన్నారు.

## తెలంగాణలో మండుటెండలు

**– అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–మార్చి27:

తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుతన్నాడు. మంగళవారంఆదిలాబాద్ జిల్లాలో ఏ ఏడాదిలోనే అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో రానున్న 3 రోజులు ఉష్ణోగ్రతలు పెరుగనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణం ఉష్ణోగ్రతలు కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని తెలియజేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ క్రమంలో ఆరుబయట పనిచేసేవారితో పాటు పగటి పూట ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో గత కొద్ది రోజులుగా పొడి వాతావరణం ఉండగా.. ప్రస్తుతం ఎండల తీవ్రత మరింత పెరిగింది. భానుడి భగభగలు ప్రారంభమయ్యాయి. మార్చి 26 నుంచి ఉష్ణోగ్రతలు మరింత అధికమయ్యాయి. ఈ ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. మార్చి 26న తలమడుగు, జైనథ్ మండలాల్లో గరిష్ఠంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదనైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. బేల మండలం చప్రాలలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో 42 డిగ్రీలు నమోదయింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో 40.8 డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికా సంస్థ ఎండల పెరుగుదలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. ఆరుబయట పనిచేసే వారు, మధ్యాహ్నం పూట ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లకపోవటమే ఉత్తమని చెబుతున్నారు. కాటన్ దుస్తులు ధరించాలని.. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, తలపై టోపీ వంటి ధరించాలని చెబుతున్నారు.

# 20లక్షల ఉద్యోగాలు

నేటి ఫోకస్ న్యూస్, చిత్తూరు–మార్చి27:

యువత కోసం 20లక్షల ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడతామని ప్రకటించారు. ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో భాగంగా పుత్తూరు బహిరంగ సభలో పాల్గొన్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై వైసీపీ సర్కారుపై నిప్పులు చెరిగారు. ఎన్నికలు వస్తుండడంతో ముసుగు వీరుడు జగన్ మోహన్ రెడ్డి మొట్ట మొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల వద్ద ఆస్తి.. ఒక్క జగన్మోహన్ రెడ్డి దగ్గరే ఉందని మండిపడ్డారు. ఈయన తాను పేదవాడు అని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. చిత్తూరు జిల్లా పుత్తూరులో నిర్వహించిన ప్రజాగళం ప్రచారసభలో ఆయన ప్రసంగించారు. అధికారంలోకి వచ్చాక.. 60 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.'చదువుకున్న యువతకు ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా? యువతకు ఉద్యోగాలు రావాలంటే ఎన్డీయేకు ఓటు వేయాలి. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు చెప్పే వ్యక్తి జగన్. ఆయనో అబద్ధాల కోరు. బోగస్ సర్వేలు చేయిస్తారు. రాజకీయాలకు పనికిరాడు. పేదల మనిషి ఎవరో.. పెత్తందారు ఎవరో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. మేం ప్రారంభిం చామనే అన్న క్యాంటీన్లు రద్దు చేశారు. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు తీసుకొస్తాం. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బంది పెట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే పొత్తు పెట్టుకున్నాం. కేంద్రంలో మళ్లీ భాజపానే అధికారంలోకి వస్తుంది. ఐదేళ్ల ప్రజల ఆవేదన.. వచ్చే ఎన్నికల్లో అగ్నిగా మారాలని అన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌ను ఓడించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. మేం ఉన్నప్పుడు ఐదేళ్లపాటు కరెంట్ ఛార్జీలు పెంచలేదు. పేదల కష్టాలు ఏమాత్రం తెలియని వ్యక్తి జగన్. రూ.60ల మద్యాన్ని రూ.200లకు అమ్ముతున్నారు. ఈ ఐదేళ్లలో మీ ఆదాయం పెరిగిందా.. తగ్గిందా? పేదలను నిరుపేదలుగా మార్చిన పెత్తందారు జగన్. పేదల జీవితాల్లో వెలుగులు చూపించే బాధ్యత నాది. మహిళలను వేధించిన వారు బాగుపడినట్టు ఎక్కడా లేదు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఆడబిడ్డ నిధి ఇస్తాం. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తాం. అన్నదాత కింద రైతుకు ఏటా రూ.20వేలు ఇస్తాం. బీసీలకు 50 ఏళ్లకే పింఛను ఇస్తాం. మేం వచ్చాక ఐదేళ్ల పాటు కరెంటు ఛార్జీలు పెరగవు. చేనేత కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ తెస్తాం. నగరిలో ప్రతి ఎకరాకు నీరిచ్చే బాధ్యత నాది అని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుని మార్చే తేదీ మే 13. జగన్ అహంకారం కూలిపోయి, తాడేపల్లి ప్యాలెస్ ను బద్దలు కొట్టేది ఆ రోజే. సొంత తోబుట్టునే అవమానించిన రాక్షసుడు జగన్. మహిళను బాధపెట్టిన ఎవరూ బాగుపడలేదని వైఎస్ జగన్‌పై చంద్రబాబు ధ్వజమెత్తారు. పన్నుల భారం లేని పరిపాలన అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్ ప్రజల్ని గొర్రెలను కొన్నట్టుగా కొని ఇష్టానుసారం చేశారని, ముసుగు వీరుడు మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని పంచ్‌లు వేశారు. విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసిన పెత్తందారు జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. టిడ్కో ఇళ్లను రద్దు చేసిన పెత్తందారుడు జగన్. దళితుడిని చంపి ఇంటికి పంపిన వారితో కులికే పెత్తందారుడు జగన్. అలాగే నగరి ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఆర్కే రోజాపై చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. జబర్దస్త్ ఎమ్మెల్యే రోజా నియోజకవర్గానికి ఏమీ చేయలేదని మండిపడ్డారు. మున్సిపాలిటీలో పదవి ఇస్తామని రూ.40 లక్షలు తీసుకున్నారని చంద్రబాబు ఆరోపించారు. నగరి నియోజకవర్గంలో అడుగడుగునా అరాచకం రాజ్యమేలుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక దోపిడికి అడ్డూ అదుపు లేదన్నారు. చివరికీ మట్టిని కూడా వదలడం లేదని చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నగరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భాను ప్రకాష్ ప్రజలు మెచ్చిన నాయకుడని చంద్రబాబు ప్రశంసించారు. ప్రజలు కోరడంతో టికెట్ ఇచ్చానని వివరించారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడుని తలపించేలా భాను ప్రకాష్ ప్రజా సేవ చేస్తారని వివరించారు. భానుని ఆ విధంగా తయారు చేస్తానని చంద్రబాబు జనాలకు వివరించారు. దివంగత గాలి ముద్దుకృష్ణమ నాయుడు కుమారుడు భాను ప్రకాశ్ అనే సంగతి తెలిసిందే. పవర్ రూములకి 400 యూనిట్ల కరెంట్ ఇస్తాం అని చెప్పి సీఎం జగన్ మాట తప్పారని చంద్రబాబు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే చేనేత కార్మికులకు 500 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తామని చంద్రబాబు హామీనిచ్చారు. పవర్ లూమ్ కార్మికులకు 5 యూనిట్ల కరెంట్ ఫ్రీగా ఇస్తామని వివరించారు. నింద్ర షుగర్ ఫ్యాక్టరీ తిరిగి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నగరిలో పారిశ్రామిక వాడను తీసుకొస్తామని ప్రకటించారు. టెక్స్ టైల్ పార్క్ కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఉద్యోగం కోసం ఇక్కడి నుంచి చెన్నై వెళ్లే పరిస్థితి ఇకపై ఉండదని చెప్పారు. నగరికి నీళ్లు తీసుకొచ్చే వేణుగోపాల సాగర్ హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. నగరి పుత్తూరులో సమ్మర్ స్టోరేజ్ పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

# మరో నలుగురు లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

ముందే అభ్యర్థులను ప్రకటించగా, మిగతా స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ బుధవారం ఢిల్లీలో సమావేశమైంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రం తరఫున టీపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సీఈసీ సభ్యుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి పాల్గొన్నారు.

**ఇంకా పెండింగ్‌లో నాలుగు స్థానాలు..:** సీఈసీలో 8 స్థానాలపై చర్చ జరుగుతుందని భావించినప్పటికీ కేవలం ఆరు స్థానాలపై మాత్రమే చర్చ జరిగింది. పార్టీలో అంతర్గతంగా ఒత్తిడి ఎక్కువగా ఉన్న ఖమ్మం స్థానంతో పాటు హైదరాబాద్ అభ్యర్థి ఎవరనేది ప్రస్తావనకు రాలేదు. ఇక ఆరు స్థానాల్లోనూ నాలుగు సీట్లను మాత్రమే ఖరారు చేశారు. వరంగల్ నుంచి దొమ్మాట సాంబయ్య, నమిళ్ల శ్రీనివాస్, కరీంనగర్ నుంచి ప్రవీణ్ రెడ్డి, రాజేందర్ రావు, తీన్మార్ మల్లన్నల పేర్లను పరిశీలించినా నిర్ణయం తీసుకోలేదు. దీంతో ఈ రెండు స్థానాలతో పాటు ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో ఎవరి అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గు చూపుతుందనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ నెల 31న మరోసారి జరగనున్న సీఈసీ భేటీలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

**తలనొప్పిగా మారిన ఖమ్మం..:** తెలంగాణలో ఖమ్మం పార్లమెంట్ స్థానం హాట్ సీట్‌గా మారింది. ఎక్కువమంది పోటీ పడుతుండటంతో ఇక్కడ ఎవరిని బరిలో దించాలన్న అంశం కాంగ్రెస్ అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తమకు సంబంధించిన అభ్యర్థులకు సీటు కేటాయించాలని ఒత్తిడి చేస్తున్నట్టు సమాచారం. భట్టి తన సతీమణి నందిని కోసం, పొంగులేటి తన సోదరుడు ప్రసాద్‌రెడ్డి కోసం, తుమ్మల తన కుమారుడు యుగంధర్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారని చెబుతున్నారు. వీరితో పాటు కమ్మ సామాజికవర్గానికి చెందిన పారిశ్రామికవేత్త వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్‌లు సైతం తమకు ఖమ్మం సీటు కేటాయించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఖమ్మం అభ్యర్థి ప్రకటన వాయిదా పడుతోందని చెబుతున్నారు.

## లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

(మొదటి పేజీ తరువాయి..)

అయితే.. తనకు ఉపశమనం లభించవచ్చని ఆశించిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అందుకు బదులుగా.. ఈడీకి న్యాయస్థానం ఒక నోటీసు జారీ చేసింది. కేజ్రీవాల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు గాను ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈడీకి కోర్టు సమయం ఇచ్చింది. దీంతో.. కేజ్రీవాల్ ప్రస్తుతానికి జైలులోనే ఉండాల్సి ఉంటుంది. కాగా.. విచారణ సమయంలో ఇరువర్గాలకు చెందిన న్యాయవాదుల మధ్య వాడీవేడీగా వాదనలు కొనసాగాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత సిట్టింగ్ సీఎంను అరెస్ట్ చేయడం సరికాదని కేజ్రీవాల్ తరఫున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు. కేజ్రీవాల్‌ను వెంటనే ఈడీ కస్టడీ నుంచి రిలీజ్ చేయాలని కోరారు. కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీని నిర్వీర్యం చేసే ఉద్దేశంతోనే ఈడీ అరెస్ట్ జరిగినట్లు ఆయన కోర్టు ముందు ప్రస్తావించారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50 ప్రకారం కేజ్రీవాల్ స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదని అన్నారు. కేజ్రీవాల్ ప్రాథమిక మానవ హక్కులను ఈడీ ఉల్లంఘించిందని, నేరాన్ని నిర్ధారించడంలో ఈడీ విఫలమైందని పేర్కొన్నారు. కేజ్రీవాల్ ఈడీ అరెస్ట్ రాజకీయ పరమైందని ఆరోపించారు. అటు.. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తమ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్నాక.. ఢిల్లీ హైకోర్టు పైవిధంగా స్పందించింది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి..)



మావోయిస్టుల కోసం బుధవారం ఉదయం బాసగూడ అడవుల్లో డీఆర్జీ 229, కోబ్రా 205, 210, సీఎఆర్‌పీయూ 168 బలగాలు గాలింపు ప్రారంభించాయి. ఈ క్రమంలో బలగాలు బాసగూడలోని దక్షిణ వైపు ఉన్న చీపురుభట్టి, తాలిపేరు నది పరిసర ప్రాంతాలకు చేరుకోగానే మావోయిస్టులు, పోలీసులకు మధ్య కాల్పులు జరిగాయి. సుమారు రెండు గంటలపాటు జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతులను పూనెం నగేశ్‌తోపాటు (ఐదులక్షల రివార్డు), పీఎల్‌జీఏ బాసగూడ ఏరియా 10వ ప్లాటూన్ సభ్యుడు పూనెం ఐతు (రెండు లక్షల రివార్డు), ప్లాటూన్ సభ్యురాలు, నగేశ్ భార్య వెట్టి సోనీ(రెండు లక్షల రివార్డు), యాక్షన్ టీం కమాండర్ వికాష్, జేగెరు కొండ ఏరియా కమిటీ సభ్యుడు కోవాసి గంగి, (ఐదు లక్షల రివార్డు), మిలీషియా సెక్షన్ కమాండర్ నుప్పో మోకాగా గుర్తించినట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజన్ తెలిపారు. వీరిలో పూనెం నగేశ్, కోవాసి గంగిపై రూ.5 లక్షల చొప్పున రివార్డు, పూనెం ఐతు, వెట్టి సోనీపై రూ.2 లక్షల చొప్పున.. ఆరుగురిపై కలిపి రూ.14 లక్షల రివార్డు ఉన్నట్లు పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని పోలీసులు అంటున్నారు. ఘటనా స్థలం నుంచి మావోయిస్టులకు సంబందించిన మందుగుండు సామగ్రి, వాకీటాకీలు, రెండు టిఫిన్ బాంబులు, కార్డెక్స్ వైర్లు, యూనిఫాం, విప్లవ సాహిత్య పుస్తకాలు, జిలెటిన్ స్టిక్స్, తుపాకులు, కిట్‌బ్యాగులు, ఇతర వస్తువులను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ జరిగిన తీరును పరిశీలిస్తే.. మావోయిస్టులే కవ్వింపు చర్యలకు పాల్పడి ఆ ఉచ్చులో వారే ఇరుక్కున్నారని కొందరు సీనియర్ పోలీస్ అధికారులు అభిప్రాయపడుతున్నారు. పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉండకపోయి ఉంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చేదని చెబుతున్నారు. కాగా, వరుస ఎన్‌కౌంటర్లు మావోయిస్టు పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ ఏడాది పలు ఘటనల్లో ఇప్పటివరకు 37 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 30న బీజాపూర్ జిల్లా బంద్‌కు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ పేరుతో మంగళవారం లేఖ విడుదలైంది.

## ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు ముమ్మరం



(మొదటి పేజీ తరువాయి..)

ముగ్గురు మాజీ ఎస్పీలు, ఐదుగురు అదనపు ఎస్పీల కంట్రోల్‌లో ఎస్ఐబీ నడిచింది. అదనపు ఎస్పీ భుజంగరావు, తిరుపతన్నను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. రిటైర్డ్ అయిన తర్వాత కూడా ముగ్గురు అదనపు ఎస్పీలు, ఐదుగురు డిఎస్పీలు అక్కడే తిష్ట వేశారు. ప్రణీత రావు నేతృత్వంలో మాజీ అధికారులు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. ప్రణీతరావుకి పూర్తిగా ఐదుగురు ఇన్స్పెక్టర్లు సహకరించినట్లు గుర్తించారు. ఎస్ఐబిలో మొత్తం 38 మంది సిబ్బందితో ప్రణీత్‌రావు లాగర్ రూమ్ నడిపారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో పలువురి నంబర్లను ట్రాప్ చేసిన మాజీలు.. రిటైర్డ్ అయిన అధికారులు ఓఎస్డీ పేరుతో ఎస్ఐబీలో చలామణి అయ్యారు. సర్వీస్‌లో ఉన్న అధికారుల పేర్లతో ఓఎస్డీలు అక్రమాలను సిట్ గుర్తించింది. ప్రణీత్ రావుకి సహకరించిన వారందరినీ విచారించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు.

## వీహెచ్‌కు సీఎం రేవంత్ బుజ్జగింపు

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్‌తో మాట్లాడారు. బుజ్జగింపుల తర్వాత బుధవారం వి.హనుమంతరావును సీఎం వద్దకు తీసుకెళ్లారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు. వీహెచ్‌కు అన్నివిధాలా అండగా ఉంటానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణలోని 17 నియోజకవర్గాలకుగాను ఇప్పటికే 9 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్.. మిగిలిన 8 మందిని బుధవారం ఎంపిక చేయనుంది.

# ఫోన్ ట్యాపింగ్ తొలి బాధితుడిని తానే..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–మార్చి27:

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటి బాధితుడిని తానేనని,. కేసీఆర్ ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేయలేదని బిజెపి మెదక్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. దుబ్బాక ఎన్నికల్లో నా ఫోన్, నా కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ చేశారు..వారిపై చర్యలు తీసుకోవాలని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు డీజీపికి ఫిర్యాదు చేశారు. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అరెస్ట్ అయిన డిఎస్పీ చెప్పారని మీడియాలో వచ్చింది.. అప్పుడే నేను డీజీపికి ఫిర్యాదు చేశానని రఘునందన్ రావు అన్నారు. నేను అనుమానించినట్లుగానే నా ఫోన్, నా కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ చేశారని రుజువైంది. ఈ కేసులో మొదటి ముద్దాయిగా కేసీఆర్, రెండో ముద్దాయిగా హరీష్ రావు, మూడో ముద్దాయిగా అప్పటి మెదక్ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని చేర్చి.. ఇప్పటికైనా నిష్పక్ష పాతంగా విచారణ చేయాలని సీఎంరేవంత్ రెడ్డికి, చీఫ్ జస్టిస్ కు విజ్ఞప్తి చేస్తున్నానని రఘునందన్ రావు అన్నారు. గతంలో బేగంపేట్ కోటి రూపాయలు పట్టుబడ్డ కేసులో ప్రస్తుత ఎమ్మెల్యేలు రాజ్ గోపాల్ రెడ్డి, వివేక్ వెంకట్ స్వామి కూడా బాధితులే.. ఆకేసు కూడా ముందుకు పోలేదు. వారు కూడా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు రఘునందన్ రావు. అప్పటి డీజపీ, ట్యాపింగ్ పరికరం కొన్న డీఎస్పీ, పీఏ, కేసీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు లను విచారణ చేసి బాధ్యుతలను అరెస్ట్ చేస్తారని నమ్ముతున్నానని అన్నారు. కోర్టు న్యాయమూర్తుల ఫోన్లను కూడా విన్నారని చంద్రబాబు కూడా చెప్పారు.. సీజేఐకి ఫిర్యాదు చేయాలని న్యాయమూర్తులను కోరుతున్నానని అన్నారు.

# జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు

◆ నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్, (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చ్ 27

గురువారం 28న జరుగుతున్న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక ఏర్పాట్లపై జిల్లా పరిధిలోని అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అచ్చంపేట పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఉప ఎన్నిక నిర్వహణ పోలింగ్ ఏర్పాట్లపై మౌలిక వసతులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఏఆర్వోలు, నోడల అధికారులు సమన్వయంతో పనిచేసి భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లాలో నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ పట్టణంలో ఒక్కో పోలింగ్ కేంద్రం చొప్పున జిల్లాలో నాలుగు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 319 మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 101 మంది ఓటర్లు, కొల్లాపూర్ నియోజకవర్గంలో 67 మంది ఓటర్లు, అచ్చంపేట నియోజకవర్గంలో 79 మంది ఓటర్లు, కల్వకుర్తి నియోజకవర్గం లో 72 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం నాగర్ కర్నూల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల పైకా భవనంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొల్లాపూర్ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల రూమ్ నెంబర్ 5 పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అచ్చంపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి బి సెక్షన్ రూమ్ లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమావేశ హాల్లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ ఇతర అధికారులు తదితరులు న్నారు.





# మల్కాజ్‌గిరి పార్లమెంట్ కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ జండా ఎగరేస్తాం

## లాస్య నందిత మృతిపై 2నిమిషాలు మౌనం పాటించిన బిఆర్ఎస్ నేతలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో, మల్కాజ్ గిరి పార్లమెంటుతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గంలో కూడా బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పార్లమెంటు ముఖ్య నాయకుల సమావేశాన్ని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు కేటీఆర్, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, మరి అదే విధంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో కూడా మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలని పిలుపునిచ్చారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత ఆత్మకు శాంతి కలగాలని సమావేశా నికి ముందు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గజ్జల నాగేష్, టి.ఎన్ శ్రీనివాస్, నివేదిత, ప్రభు గుప్తా, దేవలపల్లి శ్రీనివాస్, నారాయణ, కిరణ్ కుమార్, నాగరాజు, హరికృష్ణ, నరసింహారావు, రేపల్లె వెంకటేశ్వరరావు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.19,25,293

పాలకుర్తి (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 27:



శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 19,25,293 వచ్చినట్లు ఈఓ లక్ష్మీ ప్రసన్న తెలిపారు.2023 డిసెంబర్ 29 నుంచి 2024 మార్చి 27 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకల 90 రోజుల ఆదాయాన్ని బుధవారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ బి.సుమతి పర్యవేక్షణలో లెక్కించారు. 11గ్రాముల మిశ్రమ బంగారం,1కేజీ 62గ్రాముల మిశ్రమ వెండి, అమెరికా కరెన్సీ నోట్లు 15 (66డాలర్లు), ఆస్ట్రేలియ న్ 5 డాలర్లు, యూరోపియన్ 5 పౌండ్ వచ్చిన్నట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో అర్చకులు సిబ్బంది, మహబూ బాద్ చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

ముల్కలకాల్వ (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 27:

మిర్యాలగూడ మండలం ముల్కలకాల్వలో శ్రీ కోదండ రామాలయం ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసన సభ్యులు గౌ.శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.అర్ బ్రదర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆస్తిపన్ను ట్రేడ్ లైసెన్స్ కట్టని వారి ఆస్తులు జప్తు

- ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించిన అధికారులు
- రాయితీ ప్రకటనతో వసూల్‌పై ఆశలు
- నేటి నుండి ఆస్తులు జప్తు
- మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్

తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 27:



మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరైన ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు.బుధవారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా ఆస్తి పనుల వసూలుపై స్టేట్ వైడ్‌గా పేరుకుపోయిన బకాయిల పైన సీరియస్‌గా ఉన్నందున పన్నుల వసూలు 100% లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తొర్రూర్ పట్టణంలోని పేరుకుపోయిన బకాయి వసూలు మొండిపద్దులు ఉన్నాయని నేటి నుండి వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని కావున బకాయి దారులు తమ ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీకి సిబ్బందికి సహకరించగలరని అన్నారు..2023–24 సంవత్సరానికి గాను భారీగా పేరుకుపోయిన ఆస్తి పన్ను దారులకు నోటీసులు ఇచ్చిన వారి నుండి ఎటువంటి స్పందన లేకపోవడం వలన నేటి నుండి వారి ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని సంబంధిత పేరుకుపోయిన బకాయిదారులకు మౌఖికంగా చెప్తున్నా కానీ ఇంతవరకు టాక్స్ కట్టని సముదాయాలను సీజ్ చేసి మున్సిపాలిటీకి తరలించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ శాఖ ఆస్తి పన్నుపై అధిక మొత్తంలో పెనాల్టీ పైన 90% మినహాయింపు ఇస్తున్నందున అందరూ ఉపయోగించుకొని పేరుకుపోయిన తమ ఆస్తి పన్నులను 90 శాతం మినయింపుతో సకాలంలో చెల్లించి లబ్ధి పొందాలన్నారు అలాగే పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం

- ప్రచారంలో దూసుకుపోతున్న శ్రీ గణేష్
- కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిపించండి: శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:

కంటోన్మెంట్ నియోజకవర్గం బాలంరాయిలో రానున్న సర్వత్రిక లోక్ సభ మరియు శాసనసభ ఉప ఎన్నికల్లో భాగంగా ఇంటింటిటా ప్రచారంలో దూసుకుపోతున్న శ్రీ గణేష్. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ మల్కాజ్ గిరి ఎంపి మరియు కంటోన్మెంట్ ఎం.ఎల్.ఏ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిల గెలుపుతోనే మన కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. నియోజకవర్గం అభివృద్ధి నా భాద్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు స్వరూపమ్మ, యాదమ్మ, కనకమ్మా, శైలజ, స్వర్ణలత, సంధ్య, మహిళా నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు ఉచిత స్పాట్ అడ్మిషన్లు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి జయశంకర్, (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 27

నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన ఎస్సి, షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు పోటీ పరీక్షల్లో పాల్గొనేందుకు మూడు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సులో శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థులకు 28న తక్షణ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి రామ్ లాల్ తెలిపారు. ఉచిత శిక్షణకు ఇప్పటికే 40 మంది ఎంపిక కాగా.. ఇంకా 50 సీట్లు ఖాళీలు ఉన్నాయని, వీటి భర్తీకి గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలోని విశ్వ వికాస్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని, అర్హులైన వారు హాజరై దరఖాస్తు చేసుకోవాలని ఆయన బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో సూచించారు.




# బొల్లారంలో ఇఫ్తార్ విందుకు హాజరైన శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:

కంటోన్మెంట్ నియోజకవర్గం 8వ వార్డు బొల్లారంలో మజీదే అల్హాబీబ్ చరం దర్గాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీగణేష్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ హాజరై మాట్లాడుతూ.. మతసామరస్యానికి ప్రతీక రంజాన్, రంజాన్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని ఐక్యమత్యాన్ని పెంపొందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జయప్రకాష్, ఆయాద్ భాయ్, ఆఫీస్ ఉద్దీన్, సయ్యద్ అంజద్, సయ్యద్ అస్సలం, సయ్యద్ జావిద్, మహమ్మద్ యూనిస్, సయ్యద్ హామీద్ మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే జయం!

విశిష్టతలకు నెలరేడై
సకల జీవులలో శ్రేష్ఠుడై
ఆధిపత్యంలోనూ ఉన్నత శిఖరమై
మేధస్సులో తేజస్సు నింపిన
మనిషి జననం అమోఘం! అద్భుతం!!
సమస్త భూమండలాన్నేలగల
ప్రతిసృష్టికి శ్రీకారం చుట్టగల
ఖండాలను ఖగోళాన్ని శాసించగల
బహుముఖప్రజ్ఞత విశేష సామర్థ్యం గల
మనిషి జననం అపూర్వం! అద్వితీయం!!
జీవన విలువలు,నైపుణ్యాలు
అంతర్లీన శక్తియుక్తులు! సకారాత్మక ఆలోచనలు!!
ఇవే ప్రామాణీకరణ ప్రేరకాలు! మనోనేత్రాలు!
క్షణికావేశాలు !ప్రతికూల భావోద్రేకాలు!!
కాలంచెల్లిన, బూజుపట్టిన వినాశకాలు!
ఆత్మహత్యలు!ఆత్మసాదృశ్యాలు!
ఇవి భస్మాసుర హస్తాలు!
మనిషి జీవితం సర్వోత్కృష్టం!
ఆందోళనలతో క్షోభతో
ఒత్తిడికి గురవటం కాదు మిత్రమా!
ఆటుపోట్లపై ఎదురీదుతూ
కుహానాజాడ్యాలపై విజయం సాధిస్తేనే!
నీ జీవనం ధన్యమౌతుంది!
జయం నీ దాసోహమౌతుంది!
ఆత్మన్యూనతపై ఆత్మస్థైర్యం గెలవాలి!
అలా ఓటమిని పాతరెయ్యాలి!
మరణం కాదు దేనికీ పరిష్కారం?
బతికి గెలవటమే జయం!



– పరాంకుశం రఘు నారాయణ
తొర్రూరు, మహబూబాబాద్ జిల్లా
చరవాణి సంఖ్య: 9949749987

# శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన





ముల్కలకాల్వ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 27:

మిర్యాలగూడ మండలం ముల్కలకాల్వ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మరియు ధ్వజస్తంభ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు శ్రీ నల్లమోతు భాస్కర్ రావు హాజరై విగ్రహ ప్రతిష్టలో పాల్గొని దైవదర్శనం చేసుకుని అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట నల్గొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదయ్య యాదవ్, ఆలగడప ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ వెలిచేటి రామకృష్ణ, తాజా మాజీ సర్పంచ్ భోగబోయిన రాజు, బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సకినాల హరి ప్రసాద్, మాజీ ఎం.పీ.టీ.సీ రవీంద్ర వరప్రసాద్, హన్ను, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శోభన్ బాబు ఫిలింఫేర్ అవార్డు అందుకున్న డాక్టర్ మల్లెపూల వెంకటరమ

మిర్యాలగూడ (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 27:

సామాజికవేత్త అమ్మ అనాధాశ్రమ ట్రస్ట్ చైర్మన్ బి.జె.పి సాంస్కృతిక శాఖ కన్వీనర్ డాక్టర్ మల్లెపూల వెంకటరమణ త్యాగరాయ గాన సభ లో నిర్వహించిన శ్రీ నటరాజు కళావేదిక శోభన్ బాబు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో శోభన్ బాబును స్మరించుకుంటూ వారి పాటలను గాయని గాయకులు చక్కగా పాడి ప్రేక్షక మహాశయులను అలరించారు. ఈ కార్యక్రమాని మల్లెపూల వెంకటరమణ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించాడు. వారు మాట్లాడుతూ ఈనాటి ఇంత చక్కటి కార్యక్రమం శోభన్ బాబు పేరు మీద చేయడం కళాకారులు గర్వించదగ్గ విషయం వారి వర్ధంతి కార్యక్రమాన్ని శ్రీ నటరాజ్ కళావేదిక అధ్యక్షులు కళాబంధు వెంకట్రావు చేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనం వారు చాలా కార్యక్రమాలు విరివిగా నిర్వహించడం వారి సంస్కృతి సంస్థకి ఎంతో పేరు వచ్చింది. వారు కళాకారులను గౌరవిస్తారు ఇలాంటి వ్యక్తి శ్రీ నటరాజ్ కళావేదిక ద్వారా డాక్టర్ మల్లెపూల వెంకటరమణకు శోభన్ బాబు ఫిలింఫేర్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ వ్యాఖ్యాత రమణాచారి, భువన రాధా డాక్టర్ వేలూరు రామకృష్ణ రాధాకృష్ణ పాల్గొన్నారు.





# ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, విటమిన్ టాబ్లెట్ పంపిణీ

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 27:

మండల కేంద్రంలోని వడ్డేకొత్తపల్లి,పోచారం గ్రామాలలో ఎంపీడీవో వేణుమాధవ్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, విటమిన్ టాబ్లెట్స్ వడ్డేకొత్తపెల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ రాజ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. పని ప్రదేశంలో ఎండ తీవ్రత లేని సమయంలో ఉదయం సమయంలో పనిచేసుకోవాలని ఎండ తీవ్రత తాకక ముందే ఇంటికి వెళ్లాలని పని ప్రదేశంలో నీటి సౌకర్యం, నీడ సౌకర్యం ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ యాకయ్య, కార్యదర్శులు మురళి, మణి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, మేట్లు కుమ్మరి రామూర్తి, పాక అనిల్ కుమార్ పాల్గొన్నారు.


# చెర్రీకి పుష్ప బర్త్‌డే విషెస్..

టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు చరణ్‌కు బర్త్‌డే విషెస్ తెలియజేసారు. చరణ్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ బర్త్‌డే విషెస్ తెలిపాడు. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను పోస్ట్ చేశాడు. హ్యాపీ బర్త్ డే మై మోస్ట్ స్పెషల్ కజిన్.. లవ్ యూ అంటూ విషెస్ తెలిపాడు అల్లుఅర్జున్. ఇక ఈ వీడియో చూస్తే.. బన్నీ, చెర్రీ ఏదో ఈవెంట్‌లో ఇద్దరు కలిసి డ్యాన్స్ చేస్తున్నట్లు ఉంది. కాగా ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## అన్నధానం చేసిన తల్లి సురేఖ

తన తనయుడు రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా సురేఖ భక్తులకు అన్నదానం చేశారు. ''అత్తమ్మ కిచెన్' సారథ్యంలో 500 మందికి సురేఖ అన్నదానం చేశారు. చినజీయర్ స్వామి ఆశీస్సులతో అపోలో ఆస్పత్రిలోని దేవాలయంలో నిర్వహించిన పుష్కరోత్సవంలో పాల్గొన్న భక్తుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం' అని ఇన్‌స్టాలో వీడియో విడుదల చేశారు. ఉపాసన, కుటుంబ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మరోవైపు, రామ్ చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని పలువురు విషెస్ చెప్పారు. 'ఆస్కార్ పురస్కారం పొందిన చిత్రంలో నటించి, గ్లోబల్ స్టార్ స్థాయికి చేరుకున్న రామ్ చరణ్‌కు నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సంపూర్ణ ఆనందం, సుఖ సంతోషాలు అందించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. దైవ భక్తి మెండుగా ఉన్న చరణ్ సాను కూల దృక్పథంతో ఆలోచిస్తాడు. పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో ఉంటాడు. కొత్త విషయాలు నేర్చుకోవడంలో విద్యార్థిలా నడుచుకుంటాడు. తండ్రికి తగ్గ తనయుడిగా ముందుకు వెళ్తున్న చరణ్ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా 'పవన్ కల్యాణ్ 'మా గేమ్ ఛేంజర్ రామ్‌చరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. తుపాను మాదిరిగా యాక్షన్‌కు ముందు నువ్వు నిశ్శబ్దం, నిదానంగా ఉంటావు. ఆ తర్వాత మెరుపులు మెరిపిస్తావు. అభిమానుల పట్ల నువ్వు చూపించే ప్రేమ, వినయం ఎప్పటికీ మారదు. (జరగండి పాటను ఉద్దేశించి) నీకు నీ అభిమానులకు నేను ఇచ్చే పుట్టినరోజు కానుక ఇదే 'శంకర్' హ్యాపీ బర్త్‌డే చరణ్. ప్రేమ, వ్యక్తిత్వాన్ని మీరు మరింత వ్యాప్తి చేయాలని, మరెంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నా. మరో అద్భుతమైన సంవత్స రాన్ని మాకు అందించాలని ఆశిస్తున్నా. లవ్ యూ చరణ్' సాయి ధరమ్ తేజ్ ..ఇలా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## లండన్‌లో ఇల్లు కొనేసిన హీరో ప్రభాస

ప్రభాస్ లండన్లో ఇల్లు కొన్నాడన్న వార్త ఇప్పుడు అక్కడా ఇక్కడా ప్రచారంగా మారింది. 'కల్కి 2898 ఏడీ' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు ప్రభాస్ తాజాగా ఆయనకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. లండన్‌లో విలాసవంతమైన ఇంటిని ఆయన కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. సినిమా షూట్స్, వెకేషన్స్ కోసం అక్కడికి వెళ్లినప్పుడల్లా అదే ఇంట్లో ఉండేవారని.. రూ.కోటి వరకు అద్దె చెల్లించేవారని సమాచారం. ఆ ఇల్లు బాగా నచ్చడంతో భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'సలార్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రభాస్. ఎపిక్ యాక్షన్ ఫిల్మ్‌గా ఇది రూపుదిద్దుకుంది. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' కోసం వర్క్ చేస్తున్నారు. భారీ బ్జడెట్‌తో సైన్స్ ఫిక్షన్ మూవీగా ఇది తెరకెక్కుతోంది. దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రభాస్ పోషిస్తోన్న భైరవ పాత్రను ఉద్దేశించి ఇటీవల నిర్మాత స్వప్నదత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భైరవ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పటికీ నిలుస్తుందన్నారు. మరోవైపు, మారుతితో 'రాజాసాబ్', ప్రశాంత్ నీల్‌తో 'సలార్ 2' చేస్తున్నారు ప్రభాస్.






## అధితితో సిద్ధార్థ్ సీక్రెట్ మ్యారేజ్..

కోలీవుడ్ హీరో సిద్ధార్థ్ మళ్లీ పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తుంది. తెలుగు నటి అదితిరావు హైదరీని సిద్ధార్థ్ వివాహం చేసుకున్నట్లు సమాచారం. వనపర్తి జిల్లాలోని శ్రీరంగపురం ఆలయంలో ఈ పెళ్లి జరుగగా.. ఇరు కుటుంబాలు సహా అత్యంత సన్నిహితులు ఈ వివాహంకు హాజరయినట్లు తెలుస్తుంది. అయితే వనపర్తి సంస్థానాధీశుల వారసుల్లో నటి అదితి రావు హైదరి కూడా ఒకరు అన్న విషయం తెలిసిందే. దీంతో పురోహితులు దగ్గరుండి ఈ పెళ్లి జరిపించినట్లు సమాచారం. అయితే ఈ పెళ్లిపై అటు సిద్ధార్థ్ కానీ.. ఇటు అదితిరావు హైదరీ కానీ ఎటువంటి ప్రకటన చేయలేదు.



## ఫ్యామిలీ స్టార్ ప్రమోషన్లు షురూ..

టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' . గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. 'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్ కూడా మార్చి 28న విడుదల చేయనున్నట్లు తెలిపింది. అయితే ఈ మూవీ విడుదలకు ఇంకా 8 రోజులే ఉండటంతో సినిమా విజయం సాధించాలని హోమం నిర్వహించింది శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్. ఎస్‌వీసీ బ్యానర్ అధినేత దిల్‌రాజ్‌తో పాటు శిరీష్ ఈ హోమం నిర్వహించగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హీరో విజయ్ దేవరకొండ వచ్చాడు. ఇక హోమంలో పాల్గొన్న విజయ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

